ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.22.09.2025 సమయం. 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. GST 2.0 అమలుతో రాష్ట్ర ఆదాయానికి ఏటా కలిగే 7 వేల కోట్ల రూపాయల నష్టాలను పూడ్చేందుకు పరిహారం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.
2. హైదరాబాద్ నుంచి మంచిలీపట్నం పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి త్వరగా రూట్ మ్యాప్ తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.
3. విదేశాల్లో వున్న భారత సంతతి మేధావులు ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేస్తే అనుకూల విధానాలు తీసుకువస్తామని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.
4. నైరుతి రుతు పవనాల ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. మరో రెండు రోజుల పాటు వివిధ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం వుందని వాతావరణ కేంద్రం తెలియజేసింది.

GST- తెలంగాణ

GST 2.0 అమలుతో రాష్ట్ర ఆదాయానికి కలిగే నష్టాలను పూడ్చేందుకు పరిహారం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. GST ధరల హేతుబద్ధీకరణ అమలులోకి రావటంతో తెలంగాణాకు ఏటా ఏడు వేల కోట్ల రూపాయిల నష్టం వాటిల్లుతుందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగులు కార్మికులకు దసరా బోనస్ ప్రకటించిన సందర్భంగా హైదరాబాద్ లో ఈ ఉదయం ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సింగరేణిలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని పెంచే విషయమై కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిస్తామని పేర్కొన్నారు.

-MSL

రోడ్లు రేవంత్ రివ్యూ

హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ లోని మచిలీపట్నం పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి సంబంధించి వేగంగా రూట్ మ్యాప్ తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని పెండింగ్ లో ఉన్న జాతీయ రహదారుల అధికార సంస్థ ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్- శ్రీశైలం మార్గంలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం నుంచి వీలైనంత త్వరగా అనుమతులు వచ్చేలా చూడాలని అధికారులకు సూచించారు. రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర, దక్షిణ భాగాలతో పాటు రేడియల్ రోడ్ల నిర్మాణంపై పలు సూచనలు చేశారు. అన్ని ప్రాజెక్టుల్లోనూ భూములు కోల్పోయిన రైతులకు పరిహారం తొందరగా అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

పీఎన్

సింగరేణి బోనస్

దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం బోనస్ ప్రకటించింది. లాభాల్లో 34 శాతం కార్మికులకు పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సచివాలయంలో బోనస్

ప్రకటన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఒక్కో కార్మికుడికి బోనస్‌గా లక్షా 95వేల 610 రూపాయలు చెల్లిస్తున్నట్లు తెలిపారు. సంస్థలోని 41 వేల మంది శాశ్వత ఉద్యోగులకు 819 కోట్ల రూపాయలు బోనస్‌గా పంపిణీ చేస్తామని, 30వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా 5వేల 500 రూపాయల చొప్పున అందజేస్తామని వెల్లడించారు.

(బైట్ - రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి)

ఎంఎస్ఎల్

మేడారం ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు మేడారం పర్యటన సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క దగ్గరుండి ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. ఈరోజు ఉదయం జిల్లా కలెక్టర్ దివాకర, పోలీస్ సూపరింటెండెంట్ డాక్టర్ శబరీష్ తో కలిసి మేడారం చేరుకున్న మంత్రి.. సమ్మక్క సారలమ్మ తల్లులను  దర్శించుకున్న అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు.

పిటిసి ములుగు

సిద్దిపేట పొన్నం

విదేశాల్లో ఉన్న భారత సంతతి మేధావులు, సీఈవోలు తమ తెలివి తేటలను మన దగ్గరే ఉపయోగించాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ లో ఈరోజు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అలాంటివారికి రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలుకుతుందన్నారు. అనుకూల పాలసీలు తీసుకు రావడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

(సౌండ్ బైట్ : రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్)

పీటీసీ - సిద్ధిపేట

ఖమ్మం తుమ్మల ఆయిల్ పామ్

ఆయిల్ పామ్ పంటల సాగు దిశగా రైతులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. ఈ రోజు రఘునాథపాలెం మండలం లచ్చిరాంతండాలో మంత్రి పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఖమ్మం నియోజకవర్గ గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులు ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నట్లు తెలిపారు.

పీటీసీ ఖమ్మం

పీఎం ఉజ్వల

నవరాత్రి వేడుకల మొదటి రోజున  అర్హత కలిగిన 25 లక్షల కుటుంబాలకు కొత్తగా ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత కనెక్షన్లను అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా ఉజ్వల కుటుంబంలో చేరుతున్న మన తల్లులు, సోదరీమణులందరికీ శుభాకాంక్షలు అంటూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సోషల్ మీడియా పోస్ట్ లో తెలిపారు. పర్వదినం రోజున ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కొత్త ఆనందాన్ని కలిగించడమే కాకుండా, మహిళా సాధికారత కోసం సంకల్పాన్ని బలోపేతం చేస్తుందని ప్రధానమంత్రి అన్నారు.

ఎన్ఎస్డీ

మేడ్చల్ స్వస్థ నారీ

‘‘స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్’’ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా సుమారు 16 లక్షల మంది మహిళలు, బాలికలు, చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉమా గౌరీ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన హెల్త్ కార్డులు జారీ చేశామని ఆమె ఆకాశవాణితో చెప్పారు.

(బైట్ - డాక్టర్ ఉమా గౌరి)

పీటీసీ - మేడ్చల్ మల్కాజ్ గిరి

కరీంనగర్ జీఎస్టీ

కేంద్ర ప్రభుత్వం ఈరోజు నుండి తగ్గించిన జీఎస్టీని అమలు చేయడం పట్ల కరీంనగర్ జిల్లాలోని వివిధ వర్గాలకు చెందిన వ్యాపారులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని హుజురాబాద్ కు చెందిన మెడికల్ షాప్ యజమాని బింగి కరుణాకర్, ఎలక్ట్రికల్స్ షాపు నిర్వాహకులు నాగరాజు ఆకాశవాణి తో మాట్లాడారు.

1) బింగి కరుణాకర్.............. బైట్

( యజమాని, మెడికల్ షాప్, హుజురాబాద్, కరీంనగర్ జిల్లా)

2) నాగరాజు................. బైట్

( ఎలక్ట్రానిక్ షాప్ నిర్వాహకుడు, హుజురాబాద్, కరీంనగర్ జిల్లా)

పీటీసీ - కరీంనగర్

ములుగు స్వస్థ నారీ

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ను ములుగు జిల్లాలో విజయవంతంగా నిర్వహిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వేణుగోపాలరావు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లో తమ వైద్య బృందాలతో మెడికల్ క్యాంపులను నిర్వహించి మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని ఆకాశవాణితో చెప్పారు.

(బైట్ – డాక్టర్ వేణుగోపాల రావు)

పీటీసీ - ములుగు

శరన్నవరాత్రి వేడుకలు

దసరా వేడుకల్లో భాగంగా ఈ రోజు నుంచి రాష్ట్రవ్యాప్తంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి పూజలు చేస్తారు. ఇందులో భాగంగా తొలిరోజు అమ్మవారు శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పలు ప్రాంతాల్లో ప్రత్యేక మండపాలు కూడా ఏర్పాటు చేసి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.

డెస్క్

దాండియా వీహెచ్ పీ

దసరా పండుగ సందర్భంగా నిర్వహించే దాండియా కార్యక్రమాలలో అన్యమతస్తులు పాల్గొనకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్ సూచించారు. దాండియా వేడుకల్లో విధిగా దుర్గామాత చిత్రపటం ఉంచి పూజ చేయాలని, ప్రైవేటు కార్యక్రమాల్లో బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించాలని ఆయన కోరారు.

పీఎన్

పెద్దపల్లి రిజర్వేషన్లు

పంచాయతీరాజ్ శాఖ మార్గదర్శకాల ప్రకారం స్థానిక సంస్థల రిజర్వేషన్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బీసిలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం కుల గణన సర్వే ప్రాతిపదికగా తీసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సూచించారు. అన్ని కేటగిరీలలో 50% సీట్లు మహిళలకు కేటాయించాల్సి ఉంటుందని కలెక్టర్ వివరించారు.

పిటిసి పెద్దపల్లి

రామగుండం పోలీస్ కమిషనర్

మహిళా రక్షణ, ప్రజా భద్రత తమ తొలి బాధ్యత అని, ప్రజలు సురక్షితంగా పండుగను ఆనందించేలా చూడటానికి  పోలీస్ వ్యవస్థ కృషి చేస్తోందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.  బతుకమ్మ, దుర్గామాత నవరాత్రి వేడుకల సందర్భంగా ఈరోజు అధికారులతో ప్రత్యేకంగా సమావేశమైన కమిషనర్ పలు సూచనలు చేసారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో నిర్వాహకులు తప్పనిసరిగా భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు.

పీటీసీ పెద్దపల్లి

వర్షాలు

తెలంగాణలో నైరుతి రుతుపవనాలు చురుగ్గా ఉన్నాయని హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. దీని ప్రభావంతో హైదరాబాద్, యాదాద్రి భువనగిరి, మెదక్, జనగాం తదితర జిల్లాల్లో అక్కడక్కడా ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిశాయని వెల్లడించింది. హైదరాబాద్ షేక్ పేటలో అత్యధికంగా 8.6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. అమీర్ పేట్, పంజగుట్ట, ముషీరాబాద్, లక్డీకాపూల్ తదితర ప్రాంతాల్లో రోడ్ల మీద వర్షపు నీరు చేరడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగింది.

పీఎస్

వెదర్

ఈరోజు, రేపు రాష్ట్రంలో అక్కడక్కడా భారీ  వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఎల్లుండి  కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

పీఎస్